# మనం
## ఖమ్మం
### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 13 | ఆగస్టు | 2023 | పేజీలు : 6







గ్రీన్‌ఫీల్డ్ హైవే అలైన్మెంట్ మార్చాలని సిపిఎం ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం (వార్త 2లో)

(వార్త 2లో)

# గృహలక్ష్మి దరఖాస్తులు పరిశీలన

## –కలెక్టర్ ప్రియాంక



**భద్రాద్రి కొత్తగూడెం, ఆగస్ట్ 12( మనం న్యూస్) :** గృహలక్ష్మి పథకానికి దరఖాస్తులు స్వీకరణకు గడువు ముగిసినందున విచారణ ప్రక్రియకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అధికారులను ఆదేశించారు. శనివారం గృహలక్ష్మి దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్సో అర్హుల జాబితా రూపకల్పనలో పాటించాలిసిన మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల20వ తేది నాటికి వచ్చిన దరఖాస్తులు ఆధారంగా క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నదని యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు. విచారణ ప్రక్రియ పర్యవేక్షణ అన్ని మండలాల ప్రత్యేక అధికారులు పరిశీలన చేయాలని చెప్పారు. విచారణ ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులతో కమిటీ వేయనున్నట్లు చెప్పారు. విచారణ ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎలాంటి పొరపాట్లుకు తావు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని చెప్పారు. విచారణ ప్రక్రియపై మండల స్థాయి, మున్సిపల్ స్థాయిలో సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. వచ్చిన దరఖాస్తులు ఆధారంగా ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. విచారణ తదుపరి ఆర్డిఓలు ధ్రువీకరణతో జాబితా నివేదికలు అందచేయాలని చెప్పారు. ఈ టెలి కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు రాంబాబు, మధుసూదన్ రాజు, జడ్పి సీఈఓ విద్యాలత, డిపిఓ రమాకాంత్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీఓలు శిరీష, మంగిలాల్, అన్ని శాఖల జిల్లా అధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపిడివోలు, ఎంపివోలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి





**తిరుమలాయపాలెం, ఆగస్టు 12 (మనం న్యూస్) :** పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లిన రైతు విద్యుత్ షాక్ గురై మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని పిండి ప్రోలు గ్రామపంచాయతీ శివారు పాపాయి గూడెం లో శనివారం తెల్లవారుజామున గ్రామంలో చోటుచేసుకుంది. పాపాయి గూడెం గ్రామానికి చెందిన పిడియాల సీతారాములు 52 అనే రైతు శనివారం తెల్లవారుజామున పొలానికి నీళ్లు పెట్టేందుకు వెళ్లి విద్యుత్తు మోటార్ ఆన్ చేసేందుకు వెళ్లగా ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ గురై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య అచ్చమ్మ, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పిడియాల సీతారాములు మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న పలు పార్టీల నాయకులు మృతదేహంపై పూలమాలేసి నివాళులర్పించారు. టిపిసిసి అధికార ప్రతినిధి మద్ది శ్రీనివాస్ రెడ్డి నివాళులర్పించి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి, పిండిప్రోలు గ్రామ సర్పంచ్ నామ ప్రసాద్, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి గోకినపల్లి వెంకటేశ్వర్లు మండల కార్యదర్శి కమ్మకోమటీ నాగేశ్వరావు ఏలూరి ఆనందరావు తాత హనుమంతరావు నామ అప్పారావు మాజీ సర్పంచ్ అంగడి వీరస్వామి తదితరులు నివాళులర్పించారు.

# చర్ల, దుమ్ముగూడెం మండలాల్లో విస్తృతంగా పర్యటించిన ఎస్పీ

## మారుమూల ఆదివాసీ గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభం

## ఆదివాసి ప్రజలకు కనీస సౌకర్యాలను అందించడమే పోలీసుల లక్ష్యం







**చర్ల ఆగస్ట్ 12 (మనం న్యూస్ ):** చర్ల,దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమాలకు జిల్లా ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ, అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ టి.సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పి పరితోష్ పంకజ్ ఐపిఎస్ లు పాల్గొన్నారు. ముందుగా చర్ల మండలంలోని బూరుగుపాడు గుత్తి కోయ గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఎస్పీ డా.వినీత్.జి ఐపిఎస్ ప్రారంభించారు.50 కుటుంబాలకు చెందిన గ్రామస్తులు,చిన్నపిల్లలు,వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.భద్రాచలం మరియు చర్ల నుండి ప్రత్యేక వైద్య బృందం చేత వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది.గ్రామంలోని యువతకు వాలీబాల్ కిట్లను అందజేశారు.అనంతరం చర్ల నుండి పూసుగుప్ప రహదారి మధ్యలో వరదలు సంభవించినప్పుడు రోడ్లు కొట్టుకుపోయి ప్రజల రాకపోకలకు అంతరాయం కలిగేది.ఈ రహదారిలో కేంద్ర ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసిన నాలుగు బ్రిడ్జిలను శనివారం నాడు ఎస్పీ ప్రారంభించారు.ఇక నుండి పూసుగుప్ప ప్రజలు చర్ల చేరుకోవడానికి ఎలాంటి ఇబ్బందులు కలుగవని అన్నారు.ఉంజుపల్లి సిఆర్పిఎఫ్ క్యాంపు నందు ప్రొటెక్షన్ వాల్ నిర్మించుట కొరకు ఏర్పాటు చేసిన పనులను శంకుస్థాపన చేశారు. అనంతరం ఉంజుపల్లి గ్రామస్తులకు 3,20,000/- ల రూపాయల వ్యయంతో కొనుగోలు చేసిన ఒక గానుగనూనె మిల్లును అందజేశారు. చర్ల లెనిన్ కాలనీలో మండలంలోని యువతకు స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించుటకు అధికారులతో కలిసి ల్యాండ్ సర్వే నిర్వహించారు. దుమ్ముగూడెం మండలంలో నూతనంగా నిర్మితమవుతున్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ పనులను పరిశీలించి అక్కడ అధికారులకు పలు సూచనలను చేశారు. ఈ కార్యక్రమాలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలోని వలస అదివాసీల సంక్షేమం కోసం జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని అన్నారు.వారికి కనీస సౌకర్యాలను అందించడమే జిల్లా పోలీసుల ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమాలలో చర్ల సిఐ రాజగోపాల్,దుమ్ముగూడెం సిఐ రమేష్,సిఐలు అశోక్,రాజు వర్మ,ఎస్సైలు టి.వీ.ఆర్ సూరి,నర్సిరెడ్డి,కేశవ్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు




**మధిర,ఆగస్ట్12(మనం న్యూస్):** భారత దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావించిందని, నాటి నుంచి నేటి వరకు 87 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తోందని ఆ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అన్నారు. శనివారం నాడు మధిర మండలంలోని ఖాజీపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. దానిలో భాగంగా కళాశాల ఎదుట ఏఐఎస్ఎఫ్ గద్దె వద్ద ఆ సంఘం ఆధ్వర్యంలో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో భాగంగాఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ శ్వేత అరుణపతాకాన్ని ఎగురవేసి అనంతరం ఈ సందర్భంగా మాట్లాడుతూ పోరాటాలు, త్యాగాలే ధ్యేయంగా ఏర్పాటైన ఈ విద్యార్థి సంఘం స్వాతంత్ర్య అనంతరం ప్రభుత్వ విద్యా పరిరక్షణకై, శాస్త్రీయ విద్య, కామన్ విద్యావిధానం అమలుపై నిరంతరం పోరాటాలు సాగిస్తోంద న్నారు. రాష్ట్రంలో ఉండే ప్రభుత్వ పాఠశాలల్లో , కళాశాలల్లో, ప్రభుత్వ హాస్టళ్లో కనీసం మౌలిక వసతులు లేవని విద్యార్థి సంఘాలు విద్యార్థులు పడే గోసను చూసి మీడియా సహాయంతో కవరేజ్ చేస్తుండడంతో ఎక్కడ ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని భయపడి విద్యార్థి సంఘాలను లోపలికి రానివ్వకపోవడం సిగ్గుచేటని అన్నారు. విద్యార్థి ఉద్యమాలను అణచి వెయ్యాలని చూస్తే అంతకు రెట్టింపు వేగంతో ఉద్యమిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ ఆవిర్భావ వేడుకలలో ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా నాయకులు ఎంగల ఉజ్వల్ చరణ్ ఏఐఎస్ఎఫ్ మధిర డివిజన్ సమితి నాయకులు ఎం సాయి, కళాశాల విద్యార్థులు ప్రకాష్ మహేష్ సాయి పవన్ క్రాంతి మణికంఠ నరేంద్ర ప్రేమ్ కుమార్ గణేష్ విజయ్ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ సిబ్బంది కి బోధ వ్యాది నివారణ మాత్రలు



**మధిర,ఆగస్ట్12(మనం న్యూస్):** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ తరుపున మూడవ రోజు శనివారం మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ప్రోగ్రామ్ లో భాగంగా మధిర ప్రభుత్వం హాస్పిటల్ పరిధిలో వున్నా పిపి యూనిట్ వైద్యులు డాక్టర్ సురేష్ ఆధ్వర్యంలో పారామెడికల్ సిబ్బంది చే మధిర ఫైర్ స్టేషన్ సిబ్బంది కి స్టేషన్ ఫైర్ ఆఫీసర్ వై వెంకటేశ్వరావు ,ఏ ఎల్ఎఫ్ బి నాగేశ్వరావు, డ్రైవర్ కె చెన్నారావు ద్వారా మిగతా ఫైర్ సిబ్బంది కి బోధ వ్యాది నివారణ మాత్రలు డెక్ మరియు ఐవర్ మెక్టిన్ మరియు ఆల్బండాజోల్ టాబ్లెట్ లు 3+3+1=7ఒకే సారీ ఆరోగ్య సిబ్బంది సమక్షంలో అందజేశారు. ఈ కార్యక్రమం లో పి పి యూనిట్ హెల్త్ విజిటర్ మోక్ష రాణి ,సీనియర్ ఏఎన్ఎం లు తోట పద్మావతి ,పంతంగి సంధ్య, ఆశ కార్యకర్తలు లు వసంత లక్ష్మి ,మెప్మా ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉరివేసుకొని యువకుడు ఆత్మహత్య



**మధిర, ఆగస్టు 12(మనం న్యూస్ ):** మధిర మండల పరిధిలోని మహాదేవపురం గ్రామానికి చెందిన కనకపర్తి శ్రీకాంత్ (22)అనే యువకుడు మధిర పట్టణంలోని ఓ రెడ్మి షాప్ లో పార్ట్ టైం వర్కర్ గా పనిచేస్తున్నాడు. శుక్రవారం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో సుమారు 6 గంటల ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ విషయంపై పోలీసులకు సమాచారం తెలపగా కేసు నమోదు చేసుకున్న పోలీసులు పోస్టుమార్టం నిమిత్తము ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఈ ఆత్మహత్యకు గల కారణాలు పూర్తి వివరాలు తెలియాల్సి వుంది.

## రుణాల అందజేతతో మైనార్టీల పురోగతి



**కారేపల్లి, ఆగస్టు12 (మనం న్యూస్)** ;తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం ప్రకటించిన మైనారిటీ బంధు కార్యక్రమాన్ని ఈ నెల 16వ తేదీ నుండి ప్రారంభం అవుతున్న క్రమంలో మైనార్టీల పురోగతికి ఎంతో చేయూతనిస్తుందని మండల మైనారిటీ బి ఆర్ఎస్ సెల్ అధ్యక్షులు ఎస్.కె గౌస్ పాషా అన్నారు. కారేపల్లి మండల బిఆర్ఎస్ కార్యాలయంలో శనివారం విలేకరులతో మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాలన సాగిస్తుందని అందులో భాగంగానే ఆర్థికంగా వెనుకబడిన ముస్లిం మైనారిటీ కుటుంబాలకు ప్రభుత్వం కల్పిస్తున్న మైనార్టీ బంధు ఎన్నో రకాలుగా ప్రయోజనం చేకూరుస్తుందన్నారు. ఈ పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ కు మండల ముస్లిం కుటుంబాలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణలో అమలవుతున్న సంక్షేమ పథకాలు ఏ రాష్ట్రంలో లేవని రాబోయేది సైతం కేసీఆర్ ప్రభుత్వమేనని అన్నారు. మండలం లో గల ముస్లిం సోదరులను సంఘటితం చేస్తూ వారి సాధక బాధకాలను తెలుసుకుంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్నానన్నారు. వైరా నియోజకవర్గ శాసనసభ్యులు రాములు నాయక ఆధ్వర్యంలో ఇప్పటికే మండలానికి కోట్లాది రూపాయల నిధులు మంజూరయ్యాయని రాబోయే కాలంలో సైతం మరిన్ని నిధులతో అభివృద్ధి జరగబోతుందన్నారు. ముస్లిం మైనారిటీలకు సైతం రాముల నాయక్ చొరవతో షాదీఖానాల అభివృద్ధి జరిగిందన్నారు. మరొకసారి వైరా నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా రాములు నాయక్ ను ప్రజలందరూ ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షేక్ అన్వర్ పాషా, అమీర్ పాషా, మీరాబాయి, షరీఫ్, మౌలానా, మదీనా, అజీజ్ ఖాన్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ మైనారిటీ రుణాలు ఇవ్వాలి



**కారేపల్లి, ఆగస్టు12 (మనం న్యూస్);** రాష్ట్ర ప్రభుత్వం ముస్లిం మైనార్టీలకు ప్రవేశపెట్టిన రుణాలను అర్హులందరికీ ఇవ్వాలని టిఆర్ఎస్ నాయకులు ఎస్ కే గౌసుద్దీన్ అన్నారు. శనివారం కారేపల్లి లో ఆయన మాట్లాడుతూ ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయాలన్నారు. ఈ రుణాలతో ముస్లిం మైనార్టీలు ఆర్థికంగా బలోపేతం అవుతారని అన్నారు. గతంలో ప్రభుత్వం ఇచ్చిన రుణాల్లో రాజకీయ నాయకుల చొరవతో ఎంపిక చేశారని, ఈసారి అలా కాకుండా అర్హులైన లబ్ధిదారులకు వచ్చే విధంగా చూడాలని కోరారు. ఇప్పటికే దళిత బంధు, బీసీ బంధు లబ్ధిదారులను ఎంపిక చేశారని, మైనార్టీ రుణాల ప్రక్రియ త్వరితగతిన చేపట్టాలన్నారు.

## ఘనంగా మోహన్ నాయక్ పుట్టినరోజు వేడుకలు



**కారేపల్లి, ఆగస్టు12 (మనం న్యూస్);** ఖమ్మం జిల్లా బీజేవైఎం ఇంచార్జ్, వైరా నియోజకవర్గ బిజెపి నాయకులు కాట్రావత్ మోహన్ నాయక్ పుట్టినరోజు వేడుకలు శనివారం కారేపల్లి లో ఘనంగా నిర్వహించారు. మండల బిజెపి ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో కేక్ కట్ చేసి, బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కల్తీ రాంప్రసాద్ మాట్లాడుతూ వైరా నియోజకవర్గంలో కష్టం వస్తే తాను ఉన్నాను అంటూ అందరినీ ఆప్యాయంగా పలకరించే వ్యక్తిగా మోహన్ నాయక్ ప్రజల మనసులను చూడగొన్నాడన్నారు. ఇప్పటికే నియోజకవర్గంలోని ప్రజల సమస్యలు క్షేత్రస్థాయిలో తెలుసుకొని కేంద్ర ప్రభుత్వ పెద్దల దృష్టికి తీసుకుని వెళ్లిన సందర్భాలు ఉన్నాయన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అనేకమంది ఆడపిల్లల పెళ్లిళ్లకు విరాళాలు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నాడు అన్నారు. రాబోయే కాలంలో మోహన్ నాయక్ ను నియోజకవర్గం ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి కొండపల్లి ప్రదీప్, మల్లేష్, ఉపాధ్యక్షులు ఈసం భాస్కర్, నాయకులు ఈసాల రాంబాబు, చీమల శ్రీను, గడ్డం దిలీప్, తురక అనిల్, కొండ అఖిల్, సంజయ్, పోతు వీరబాబు, వెంకటేష్, కన్నెబోయిన ఉపేందర్, గలిగా రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఫీల్డ్ హైవే అలైన్మెంట్ మార్చాలి

### – అక్రమ అరెస్టును ఖండిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం

**ఖమ్మం, ఆగస్టు 12(మనం న్యూస్) :** భారత ప్రభుత్వం జాతీయ రహదారి నిర్మాణం కోసం నాగపూర్ టు అమరావతి పేరుతో భూసేకరణ చేస్తున్నది. ఇందులో ఖమ్మం అర్బన్ మండలంలో ఉన్న అనేక గ్రామాల రైతులు 266ఎకరాల వ్యవసాయానికి అనుకూలంగా ఉన్న సారవంతమైన విలువ గల భూములను రైతులు కోల్పోతున్నారు. రైతుల నుండి ప్రభుత్వం తక్కువ ధర ప్యాకేజీ ప్రకటించి తీసుకోవాలని చూస్తుందని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేశ్వరరావు ఆరోపించారు. శనివారం ఖమ్మం నగరంలోని నిర్మల్ హృదయ్ స్కూల్ సెంటర్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ అధ్యతన జరిగింది. గతంలో పార్టీ ఆధ్వర్యంలో అలైన్ మెంట్ మార్చాలని, కొత్త అలైన్మెంట్ చేసి, ప్యాకేజీ ప్రకటించి రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని అనేకసార్లు ప్రభుత్వానికి వినతి పత్రాలు ఇవ్వటం జరిగింది. అయినా ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ రైతులకు వ్యతిరేకంగా పాత అలైన్ మెంట్ ప్రకారం బలవంతపు భూసేకరణకు ఈ రోజు ఉదయం సర్వే చేస్తుండగా అధికారులను భూనిర్వాసిత రైతులు అడ్డుకున్నారు. వారికి అండగా ఉన్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, బొంతు రాంబాబు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నవీన్ రెడ్డితో పాటు రైతులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి స్టేషన్కు తరలించటం అన్యాయమని ఆయన విమర్శించారు. ఈ చర్యలను సిపిఎం జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన చెప్పారు. 2013 చట్టం ప్రకారం మార్కెట్ విలువ కంటే మూడు రెట్లు అధికంగా కేటాయించి భూమి విలువ కట్టి ప్యాకేజీ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు మాచర్ల భారతి, జిల్లా కార్యవర్గ సభ్యులు వై విక్రమ్, భూక్యా వీరభద్రం, జిల్లా కమిటీ సభ్యులు మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు, మెరుగు సత్యనారాయణ, బండి పద్మ, నందిపాటి మనోహర్, ఎస్ కె బషీర్, ఆర్. ప్రకాష్, జిల్లా నాయకులు మెరుగు రమణ, మద్దెల ప్రభాకర్, చింతల రమేష్, నాయకులు గౌస్, బొడపట్ల సుదర్శన్, పగడాల నాగేశ్వరరావు, బత్తిని ఉపేందర్, జిల్లా ఉపేందర్, బీబీ తదితరులు పాల్గొన్నారు.

## కోదండరాం అక్రమ అరెస్టును ఖండిస్తున్నాం

**కారేపల్లి, ఆగస్టు12 (మనం న్యూస్);** ప్రజల కోసం దీక్ష చేస్తున్న కోదండరాం అరెస్టును ఖండిస్తున్నట్లు సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కారేపల్లి మండల కార్యదర్శి వై ప్రకాష్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.గ్రూప్ 2 పరీక్షలను వాయిదా వేయాలని హైదరాబాదులోని గన్ పార్క్ వద్ద మౌన దీక్షలు తలపెట్టిన ప్రొఫెసర్ కోదండరాం ను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విరుద్ధమన్నారు. అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామికవాదులు, యువజన విద్యార్థి మేధావులు ఖండించాలన్నారు. పరీక్షలను వాయిదా వేయాలని గ్రూప్-2 అభ్యర్థులు చేసే న్యాయమైన పోరాటానికి ప్రతి ఒక్కరు మద్దతు తెలపాలని కోరారు.

## డ్రైవింగ్ లైసెన్స్ ల పంపిణీ



**పెద్దవంగర, ఆగస్టు 12(మనం న్యూస్) :** ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నటువంటి యువతీ యువకులకు ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ నిర్వహించగా వచ్చినటువంటి లైసెన్సులను యువతీ యువకుల ఇంటికి వెళ్లి స్వయంగా పాలకుర్తి దేవస్థాన కమిటీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఎదునూరు శ్రీనివాస్, పార్టీ అధ్యక్షులు బోనగిరి లింగమూర్తి, ఉప సర్పంచ్ శ్రీరామ్ రాము, ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుక బిక్షపతి, వార్డు సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# విద్యారంగ సమస్యలపై ఉద్యమించాలి

## ఏఐయస్ఏఫ్ మాజీ రాష్ట్ర నాయకులు ఆకోజు సునీల్ కుమార్




**భద్రాచలం, ఆగస్టు 12( మనం న్యూస్) :** భద్రాచలం పట్టణం లో ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు ఆకోజు సునీల్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏఐఎస్ఎఫ్ అరుణ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య (అఐఖిఊ) 1936 అగస్టు 12న ఆవిర్భవించి, దేశవ్యాప్తంగా విద్యారంగ సమస్యల పట్ల అంకితభావంతోటి ఆనాటి నుంచి ఈనాటి వరకు పోరాటాలు నిర్వహించే ఏకైక సంఘం ఏఐఎస్ఎఫ్ మాత్రమేనని, భారత స్వతంత్ర పోరాటంలో బ్రిటిష్ దొరులకు వ్యతిరేకంగా రాజీలేని పోరాటాలు నిర్వహించిందని అన్నారు.అదేవిధంగా నేటి విద్యార్థులు రేపటి భావి భారత నిర్మాతలని అలాంటి విద్యార్థులు చదువుతో పాటు తమ హక్కుల కోసం పోరాడాల్సినటువంటి అవసరం ఉందని విద్యార్థులు దేశంలో అన్ని రంగాలలో వెనుకబడుతున్నదని కాబట్టి విద్యార్థులు చదువుతో పాటు సమాజంలో జరుగుతున్న అన్యాయాలపై అక్రమాలపై అధ్యయనం చేయాలని అన్నారు.భారత స్వతంత్ర ఉద్యమం నుండి తెలంగాణ స్వరాష్ట్ర సపరిపాలన ఉద్యమం వరకు ఏఐఎస్ఎఫ్ కీలక పాత్ర పోషించిందని దేశవ్యాప్తంగా ప్రభుత్వ విద్యారంగా పరిరక్షణకు పోరాడుతూ ఉందని అన్నారు.ఏఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా విద్యార్థి లోకానికి సంఘ నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మాజీ నాయకులు బల్లా సాయి కుమార్,సాదనపల్లి.సతీష్ .మనస్సే.కృష్ణ, లక్షణ్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి మారెడ్డి గణేష్ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు నానిపల్లి. ప్రమోద్ బేతం ఇంద్రకీలాద్రి గుంజా గోపి యువజన సమాఖ్య పట్టణ కార్యదర్శి కొల్లిపాక శివ తిరుపతి రావు తిరుమలరావు ఆకాష్ విష్ణు కౌశిక్ కార్తీక్ అభిరామ్ ప్రేమ్ భార్గవ్ శివ వినీత్, విద్యార్థులు పాల్గొన్నారు.

# నలుగురు నిషేధిత మావోయిస్టు పార్టీ కొరియర్ల అరెస్ట్



**భద్రాచలం ,ఆగస్టు12 (మనం న్యూస్):** దుమ్ముగూడెం మండలంలో నలుగు రు మావోయిస్టు కొరియర్లను అరెస్టు చేసినట్లు భద్రాద్రి, కొత్తగూడెం జిల్లా ఎస్పీ వినీత్ తెలిపారు . శనివారం నాడు భద్రాచలం ఏ ఎస్ బి కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దుమ్ముగూడెం ఎస్సై పి.కేశవరావు, స్టేషన్ సిబ్బంది, సిఆర్పిఎఫ్141బియన్- ఏ కంపెనీ సిబ్బంది తో కలిసి గౌరారం గ్రామ శివారుల్లో వాహనములు తనిఖీ చేయుచుండగా, పైడిగూడెం వైపు నుండి పెద్ద నల్లబల్లి సెంటర్ వైపు వస్తున్న కారు ఏపీ 05 ఇడి 2543 వాహనాన్ని ఆపుటకు ప్రయత్నించగా, అట్టి కారు డ్రైవర్ కారు ని ఆపకుండా వేగంగా వెళ్ళిపోవడంతో వెంటనే పోలీస్ వారు అట్టి కారు ని వెంబడించి పట్టుకొని నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీ కొరియర్లు గా నిర్ధారణ అయినది.అరెస్టు కాబడిన నిషేధిత సీపీఐ మావోయిస్టు పార్టీ కొరియర్ల . కుంజ రఘువరన్ తండ్రి భద్రయ్య, 26 సంవత్సరాలు, కోయ, కొరియర్/ ఫోటోగ్రాఫర్, భద్రాచలం, నర్సింగ్ పేట గ్రామం, చింతూరు మండలం, అల్లురిసీతరామరాజు జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం , పులిపాటి రవితేజ తండ్రి లక్ష్మయ్య, 33 సం లు పద్మశాలి, ఎరువుల షాప్ తోటపల్లి గ్రామం ,ఏటపాక మండలం,అల్లురిసీతారామరాజు జిల్లా,బైరెడ్డి సతీష్ తండ్రి శ్రీనివాస్, 33 సం లు, కాపు, డ్రైవర్ , దొర్నపాల్, సుకుమా జిల్లా, చత్తీస్గఢ్. ఉబ్బనపల్లి దినేష్ కుమార్ తండ్రి భాస్కరరావు, 31 సంలు నాయిబ్రాహ్మిన్, ప్రైవేటు వర్క్ ఇన్స్పెక్టర్ , నయాపారా, కుంట (తాలుక), సుకుమా జిల్లార నిందితుల వద్ద నుండి 20 లక్షల రూపాయలు , జిలెటిన్ స్టిక్స్,డిటోనేటర్ స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ వినీత్ తెలిపారు. పైవారందరూ కలిసి నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకి కోరియర్లుగా పని చేస్తున్నారు .అదే విధంగా శుక్రవారం నాడు కూడా మావోయిస్టు పార్టీ వారిని కలవగా వారు పోలీసు వాళ్ళు ఎక్కువ క్యాంపులు ఏర్పాటు చేసి మావోయిస్టు పార్టికి చాల నష్టం చేస్తున్నారని, ఎలాగైనా పోలీసు వారిని హతమార్చి పోలీస్ క్యాంపులను తీసేయడానికి వారిపై దాడిచేయుటకు అవసరమయ్యే ప్రేలుడు పదార్థాలు (జిలెటిన్ స్టిక్స్, డిటోనేటర్లు, కార్డెక్స్ వైర్) తూటాలు పెద్ద మొత్తంలో కావాలని మావోయిస్టుపార్టీ వారు పై నలుగురు వ్యక్తులకు ఇరవై లక్షలు రూపాయలు ఇచ్చి శాంపిల్స్ గా ప్రేలుడు పదార్థాలు, తూటాలు ఇచ్చినారని తెలిపినారు.నిషేదిత మావోయిస్టు పార్టీ వారికి ఎవరైనా ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గాని సహాయం చేసినట్లైతే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరిస్తున్నాము. మావోయిస్టులకు సంబందించిన సమాచారం ఏదైనా వుంటే వెంటనే పోలీసులకు తెలియచేయగలరు.ఈ సమావేశంలో ఓఎస్డీ టి. సాయి మనోహర్, భద్రాచలం ఏఎస్పీ పంకజ్ పరితోష్, దుమ్ముగూడెం సీఐ రమేష్, ఎస్సై కేశవ్, సీఆర్పీఎఫ్ అధికారులు ప్రీతా (అడిషనల్ కమాండెంట్),ఆర్.కే చౌరాసియా తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం దరఖాస్తుల పరిశీలన

**బూర్గంపహాడ్, ఆగస్టు 12 (మనంన్యూస్):** బూర్గంపహాడ్ మండలం నుండి 3388 దరఖాస్తులు వచ్చాయని యంపిడిఒ వెల్లడించారు. గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తులు స్వీకరణకు గడువు ముగిసినందున విచారణ ప్రక్రియకు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డా ప్రియాంక అధికారులను ఆదేశించారని అన్నారు.శనివారం గృహలక్ష్మీ దరఖాస్తులు విచారణ ప్రక్రియ నిర్వహణపై అన్ని శాఖల జిల్లా అధికారులు, రెవెన్యూ, పంచాయతీ రాజ్, మండల ప్రత్యేక అధికారులతో నిర్వహించిన టెలి కాన్ఫరెన్సో అర్హుల జాబితా రూపకల్పనలో పాటించాలిసిన మార్గదర్శకాలపై దిశానిర్దేశం చేశార న్నారన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వచ్చిన దరఖాస్తులు ఆధారంగాఈ నెల 20వ తేది నాటికి క్షేత్రస్థాయిలో విచారణ ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉన్నదని యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని ఆదేశించారు.విచారణ ప్రక్రియ పర్యవేక్షణకు ప్రత్యేక అధికారులతో కమిటీ వేయనున్నట్లు చెప్పారు.దరఖాస్తులు ఆధారంగా ఇంటింటి సర్వే చేయాలని ఆదేశించారు. విచారణ తదుపరి ఆర్డిఓలు ధ్రువీకరణతో జాబితా నివేదికలు అందచేయాలని చెప్పారు.

## భద్రాచలం నియోజకవర్గానికి రూ.14.50 కోట్ల మంజూరు



**భద్రాచలం ఆగస్టు 12 (మనం న్యూస్) :** మాజీ శాసనమండలి సభ్యులు భద్రాచలం నియోజకవర్గం బిఆర్ఎస్ ఇంచార్జ్ బాలసాని లక్ష్మీనారాయణ ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి చేసిన విజ్ఞప్తి మేరకు భద్రాచలం నియోజకవర్గం లో స్పెషల్ గ్రాంట్ కింద 149 అభివృద్ధి పనులు చేపట్టడానికి శాంక్షన్ చేసినట్టు రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ కె . రామకృష్ణారావు ఆగస్టు 11వ తేదీ విడుదల చేసిన లేఖలో తెలిపారు. భద్రాచలం నియోజకవర్గం పరిధి కింద వచ్చే భద్రాద్రి కొత్తగూడెం, ములుగు జిల్లాల కలెక్టర్లు వివిధ వర్కుల డీటెయిల్స్ తయారు చేసి ప్రభుత్వానికి పంపితే నిధులు విడుదల అవుతాయి అని ఆ లేఖలో పేర్కొన్నారు.

## చిన్నగొల్లగూడెం పంచాయతీ చేయాలి

### ఎమ్మెల్యే మెచ్చాకు గ్రామస్తుల వినతి



**దమ్మపేట, ఆగష్టు 12(మనం న్యూస్) :** మండలంలోని పెద్దగొల్లగూడెం పంచాయతీలో ఉన్న చిన్నగొల్లగూడెం గ్రామాన్ని కొత్త పంచాయతీ చేయాలని గ్రామస్థులు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావును వారి నివాసంలో శనివారం కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ అనేక అభివృద్ధి పనులు ఎమ్మెల్యే హయాంలో జరిగాయని...ఎన్నడూ లేని విధంగా సీసీ రోడ్ల నిర్మాణం చెప్పట్టారని, అదే నమ్మకంతో వారి గ్రామాన్ని పంచాయతీ చేయాలని కోరారు... సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**దమ్మపేట, ఆగష్టు 12(మనం న్యూస్) :** దమ్మపేట గ్రామంలో అఖిలభారత విద్యార్థి సమైక్య ఏఐఎస్ఎఫ్ 88వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జెండా ఆవిష్కరణ ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు తంగేళ్ల మూడి శివకృష్ణ చేశారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ మాజీ జిల్లా నాయకులు ముత్యాల ప్రతాప్, నూతంగి శ్రీనివాసరావు, రేళ్ళ సతీష్ కుమార్, ఎస్.కె హస్తాని మాట్లాడుతూ శాంతి అభ్యుదయం శాస్త్రీయ సోషలిజం అనే నినాదంతో ఆవిర్భవించి ఈ దేశంలో అనేక సమస్యల పరిష్కారం కొరకు స్వాతంత్ర ఫలాలు ఈ దేశ ప్రజలకు దక్కాలని స్వాతంత్ర పోరాటం జరిగిన మొట్టమొదటి విద్యార్థి సంఘం ఏఐఎస్ఎఫ్ అని అన్నారు. నిరంతరం ఉద్యమ బాటలో పోరాట బాటలో ప్రయాణం చేస్తూ సోషలిజమైన లక్ష్యంతో ముందుకు సాగాలని ఏఐఎస్ఎఫ్ కార్యకర్తలకు నాయకులకు సూచించారు. 88వ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు... తెలుపుతూ కేక్ కట్ చేశారు . ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ టౌన్ కార్యదర్శి పాకనాటి నాగేంద్ర . వెంకటేష్ రాంబాబు నామాల చందు. గోపి. తదితర విద్యార్థులు పాల్గొన్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ లో శాశ్వత సభ్యత్వం



**భద్రాచలం, ఆగస్టు 12( మనం న్యూస్):** రెడ్ క్రాస్ సొసైటీ లో శాశ్వత సభ్యత్వం పామరాజు తిరుమల రావు కి లయన్స్ వై. సూర్యనారాయణ అందజేశారు . ఈ సందర్భంగా తిరుమలరావు మాట్లాడుతూ ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీలో నాకు శాశ్వత సభ్యత్వం అందజేస్తున్న సభ్యులకు అందుకు సహకరించిన భగవాన్ శంకర్, బూస్ రెడ్డి శంకర్ రెడ్డి, పాకాల దుర్గాప్రసాద్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. రెడ్ క్రాస్ సొసైటీ నిర్వహించబోయే సేవా కార్యక్రమాలలో నా వంతు కృషి నిర్వహిస్తానని తెలియజెశారు.

## హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన కేంద్ర బృందం



**భద్రాచలం ,ఆగస్టు 12( మనం న్యూస్ ) :** నర్సాపురం పి హెచ్ సి పరిధిలోని ఆయుష్మాన్ భారత్ హెల్త్ అండ్ వెల్నెస్ సెంటర్స్ జగదీశ్ కాలనీ ,ఏఎస్ఆర్ కాలనీలకు శనివారం, ఆదివారం న డాక్టర్ శ్రీధర్ సుబ్రహ్మణ్యం,మిస్ ప్రియాంక జెన చే జాతీయ నాణ్యత హామీ ప్రమాణాల అంచనా చేయబడింది(యన్ క్యూ ఏయస్ నేషనల్ నాణ్యత ప్రమాణం హామీ).ఈ కార్యక్రమంలో నర్సాపురం పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మారుతీ సుభాష్, పిఓ ఎమ్సిహెచ్ డాక్టర్ చైతన్య,జిల్లా క్వాలిటీ పిఓ డాక్టర్ స్పందన,జిల్లా క్వాలిటీ మేనేజర్ శృతి,సూపర్వైసర్ సద్గుణవాని, ఎంఎల్ హెచ్ పిఎస్ షబానా,భావన, ఏఎన్ఎం భద్రమ్మ, సుజాత, హెల్త్ అసిస్టెంట్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. పిఓ ఇమ్యూనిజషన్ డాక్టర్ బాలాజీ, పిఓ ఎన్సిడి డాక్టర్ మణికంఠ రెడ్డి, సిహెచ్ఓ నాగభూషణం మద్దతుగా నిలిచారు.జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ శిరీష సహకారం, సూచనలతో సిబ్బంది కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసారు.వెల్నెస్ సెంటర్స్ యొక్క సేవ,ప్రమాణాల విషయం లో అంచనా కొరకు వచ్చిన సిబ్బంది సంతృప్తి చెందారు.

## సెకండ్ ఏ ఎన్ఎం లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి



**దమ్మపేట, ఆగష్టు 12(మనం న్యూస్) :** మండలంలోసెకండ్ ఏఎన్ఎంస్ ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని వంటావార్పు కార్యక్రమం నిరసన తెలియజేశారుఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా నాయకులు యార్లగడ్డ భాస్కరరావు మాట్లాడుత=ఐ రెండో ఏఎన్ఎంలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలి అని నిరసన తెలియజేయడం జరిగింది =ఐ ప్రభుత్వం దిగిరాకుంటే ఆగష్టు 16 నుంచి నిరవధిక సమ్మె=ఐ రెండో ఏఎన్ఎంలతోనే వైద్యశాఖలో ఖాళీలు భర్తీ చేయాలిఅహర్నిశలు శ్రమిస్తూ కరోనా సమయంలో ప్రాణాలకు తెగించి గ్రామీణ పేదల ఆరోగ్యాలని కాపాడుతున్న రెండో ఏఎన్ఎంలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా పరిగణిస్తూ ఉత్తర్వులు జారీ చేయాలనీ ఏఐటీయూసీ డిమాండ్ పదహారు సంవత్సరాలుగా ప్రభుత్వానికి ఊడిగం చేయడం మినహా కనీస వేతనాలు, చట్టబద్ధమైన హక్కులకు నోచుకోవడం లేదన్నారు. తమను క్రమబద్ధీకరించాలని, భీమా సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని దశాబ్దాలుగా పోరాడుతున్నా ప్రభుత్వం పెడచెవినపెడుతూ ఉద్యమాలను అణచివేసే కుట్రలు చేస్తోందని విమర్శించారు. ఇతర ప్రభుత్వ రంగాలు, స్కీం ఉద్యోగులపై వరాలజల్లు కురిపిస్తున్న కేసీఆర్ రెండో ఏఎన్ఎంల పట్ల వివక్షత చూపడమేంటని ప్రశ్నించారు. ప్రధానమైన క్రమబద్ధీకరణ డిమాండును రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత అధికారుల ద్రుస్తికి తీసుకెళ్లామని స్పందించని పక్షంలో ఈ నెల 16 నుంచి నిరవధిక సమ్మెకు పూనుకోనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ విజయలక్ష్మి కే రామలక్ష్మి జయ కుమారి వి శిరీష కే రజిత ఏ సుజాత కే వెంకట మాధురి వర్కింగ్ ఉమెన్ కార్యదర్శి తుపాకుల శాంతి ఏ ఐ టి యు సి నాయకులు తంగెళ్ళమూడి శివకృష్ణ సుంకుపాక ధర్మ రెండవ ఏఎన్ఎంలు పాల్గొన్నారు పాల్గొన్నారు

# విస్తృతంగా వెంకట్ గౌడ్ పర్యటన

### ఘనంగా స్వాగతించిన వ్యాపారులు



**ఇల్లందు ఆగష్టు 12 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణంలోని మెయిన్ రోడ్ లో శనివారం మడత వెంకట్ గౌడ్ మూడు సంవత్సరాల తర్వాత గత రాజకీయ వైభవాన్ని ఇల్లందులో చతురతను అన్ని వర్గాల ప్రజల్లో తన గత అనుభవాలను గుర్తు చేస్తూ అన్ని వ్యాపార వర్గాలతో వెంకట్ గౌడ్ కలిశారు. ప్రతి ఒక్కరిని పేరుపేరునా పలకరిస్తూ వారి జీవన స్థితిగతులు, పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. గత కొద్ది రోజుల క్రితం సీతారామ థియేటర్ వెనుక గల వీధిలో ఆయన అభిమానులు ఏర్పాటు చేసిన మడత క్యాంప్ కార్యాలయంను ప్రారంభించారు. నాటి నుండి నేటి వరకు విరామం లేకుండా వార్డుల్లో పర్యటిస్తూ ప్రతి ఒక్కరి క్షేమ సమాచారాలు తెలుసుకుంటూ తన సమయాన్ని ప్రజలకే కేటాయిస్తున్నారు. రానున్న ఎన్నికలు ఎలా ఉండబోతున్నాయి, ప్రజలు ఎవరు అధికారంలో రావాలని కోరుకుంటున్నారు.. ఏ పార్టీకి తాను మద్దతిస్తే బాగుంటుందని ప్రజలు, అభిమానుల నుండి అభిప్రాయాన్ని సేకరిస్తున్నారు. దీనికి ప్రజల నుండి కూడా గట్టిగా స్పందన కూడా వస్తుంది. వెంకట్ గౌడ్ చేస్తున్న పర్యటనలో ప్రజలు కూడా తమ నిర్భయంగా తమ అంతరంగాన్ని వెల్లడిస్తున్నారు. వెంకట్ గౌడ్ ఎవరికి మద్దతిస్తే తమ సంపూర్ణ సహకారం, మద్దతు వారికే ఉంటుందని స్పష్టం చేస్తున్నారు.కాగా తమ అభిమాన నాయకుడు కలవడానికి వచ్చిన సందర్భంగా ప్రజలు, వ్యాపారులు శాలువాలు కప్పి సన్మానించారు. కొంతమంది స్వీట్లు తినిపించి స్వాగతించారు. షాపుల్లో పనిచేసే యువత కరచాలనం చేస్తూ అభిమానాన్ని వ్యక్తం చేశారు. తోటి మిత్రులు ఆలింగనాలూ చేసి అనురాగాన్ని, మిత్రత్వాన్ని చాటారు. రానున్న రోజుల్లో వెంకట్ గౌడ్ రాజకీయాల్లో చక్రం తిప్పడం ఖాయమని ప్రజలు తెలియజేస్తున్నారు. ఈ కార్యక్రమంలో ఆయన అభిమానులు, కార్యకర్తలు, అన్ని వార్గల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు..



## సైనికుల సేవలు మరువలేనివి.. : మాజీ జవాన్ కు సన్మానం



**తొర్రూర్, ఆగష్టు 12 (మనం న్యూస్):** ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమంలో భాగంగా ఈ రోజు తొర్రూర్ లో స్థానిక దుబ్బ తండా కు చెందిన మాజీ బీఎస్ ఎఫ్ జవాన్ ధరావత్ భాస్కర్ ని శాలువా కప్పి సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పెదగాని సోమయ్య మాట్లాడుతూ ఆజాదీ కా అమృత్ మహోత్సవాల్లో భాగంగా మేరా మిట్టి-మేరా భారత్ కార్యక్రమం చేపట్టి స్వాతంత్ర్య సమర యోధులు,మాజీ సైనికులను సన్మానించి వారి సేవలను కొనియాడడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతీ గ్రామంలో మట్టి సేకరించి డిల్లీ లో స్వాతంత్ర్య సమర యోధుల స్మారకం గా నిర్మిస్తున్న స్మృతివనం లో కలిపి వారి సేవలకు గుర్తింపుగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రదాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు రేపు దేశ వ్యాప్తంగా తిరంగా ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు.ప్రతీ ఒక్కరూ తమ ఇంటి పై జాతీయ జెండా ఎగురవేసి ఈ వ ు హో త ్స వా ల్లో పాల్గొనాలని కోరారు. గతంలో సైనికులకు ప్రభుత్వాలు భూములను కేటాయించి వారికి ఇచ్చే దని, కేసీఆర్ సర్కారు మాత్రం సైనికులకు భూములు కేటాయించే అవకాశం లేకుండా జీవో ఎత్తివేసింది అని,వారి సేవలను అపహస్యం చేయడం సరికాదని ప్రభుత్వం పునరాలోచన చేసి దేశ రక్షణ కోసం నిరంతరం పనిచేస్తున్న సైనికులకు ప్రభుత్వ భూములు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, రూరల్ మండలం అధ్యక్షుడు బొచ్చు సురేష్, నాయకులు పైండ్ల రాజేష్, రాయపురం రాజకుమార్,వినయ్ శర్మ,పప్పుశెట్టి సంతోష్, కుమ్మరి కుంట్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావురాలపై టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి....

**అన్నపురెడ్డిపల్లి, ఆగష్టు 12 (మనం న్యూస్ ):** మండల పరిధిలోని ఎర్రగుంట గ్రామం తంగెళ్లగుంపు కాలనీ బోయినపల్లి రాము బత్తాయి తోటలోని షెడ్డులో పేకాట ఆడుతున్న 8 మంది పేకాటరాయుళ్లను టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి అదుపులోకి తీసుకున్నారు. ఈ దాడిలో 38,140 రూపాయలు, 8 సెల్ ఫోన్లు, ఐదు ద్విచక్ర వాహనాలు స్వాధీనం చేసుకున్నారు. పేకాటరాయుళ్లను పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేశారు.

## ఆయుర్వేదిక్ వైద్య శిబిరం..




**కరకగూడెం ఆగస్టు 12 (మనం న్యూస్):** ప్రభుత్వ ఆయుర్వేదిక్ వై ద్యా ధి కా రి . క ు వ ా ర స్వా మి , అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం రఘునాధపాలెం, గ్రామపంచాయతీలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.సుమారు 80 రోగులను పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖకు బలైన యువకుడు



**అశ్వారావుపేట టౌన్, ఆగష్టు 12(మనం న్యూస్ ) :** విద్యుత్‌షాక్‌కు గురై ఓ యువ కుడు మృతిచెందాడు. అశ్వారావుపేట వినాయపురం లో పంచాయతీ లైట్స్ కి కనెక్షన్ సరిచేసేందుకు గాను కరెంటు పోల్ ఎక్కిన మొద్దులమాడ కు చెందిన బెనుబెల్లి కన్నారావు (24) 11కెవి వైర్ తగిలి మృతి చెందాడు. కన్నారావు మృతితో గ్రామంలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ఇద్దరు మహిళా జేబు దొంగలు అరెస్ట్

**భద్రాచలం, ఆగష్టు 12( మనం న్యూస్ ) :** భద్రాచలం ఏఎస్పీ పరితోస్ పంకజ్ ఆదేశాల మేరకు శనివారం నాడు భద్రాచలం పట్టణ పరిసర ప్రాతాల్లో జేబు దొంగతనాలు జరుగుతున్నాయన్న సమాచారంతో భద్రాచలం కరెంట్ సబ్ స్టేషన్ వద్ద పోలీసులు గస్తీ తిరుగుతుండగా, తాడేపల్లిగూడెం కు చెందిన ఇద్దరు మహిలా జేబుదొంగలు గరిక వరలక్ష్మి , బూడిద నాగమణి భద్రాచలం పట్టణానికి చెందిన ఒక మహిళ యొక్క పర్సును దొంగిలించుతుండగా, సదరు మహిళ గమనించి గట్టిగా అరవగా చుట్టుపక్కల వారు, పోలీసు వారు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పోలీస్ స్టేషన్లో అప్పగించినారు. పోలీసు వారు కేసు నమోదు చేసి నిందితులను రిమాండ్ కు తరలించినట్లు భద్రాచలం సిఐ నాగరాజు రెడ్డి శనివారం రాత్రి ఒక ప్రకటనలో తెలియజేశారు నిందితులను అరెస్టు చేసిన భద్రాచలం పోలీసులను ఏఎస్పీ పారితోష్ పంకజ్ అభినందించారు. ఇట్టి కార్యక్రమంలో భద్రాచలం టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు రెడ్డి ఎస్ఐలు మధు ప్రసాద్, పివియన్ రావు , విజయలక్ష్మి , సిబ్బంది పాల్గొన్నారు..

## పలు అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రెడ్యా నాయక్



**డోర్నకల్, ఆగస్టు 12 (మనం న్యూస్):** మండలంలోని ములకలపల్లి గ్రామంలో ఎంఎల్ఏ రెడ్యా నాయక్ పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు సర్పంచ్ జువ్వాజి రాంప్రసాద్ ప్రశంసల జల్లు కురిపించారు. రాష్ట్రంలో, నియోజకవర్గానికి ఇటువంటి అభివృద్ధి పనులు జరిగినవో వివరించి,మళ్లీ అక్కడ కెసిఆర్ ఇక్కడ రెడ్యా నాయక్ ని గెలిపించుకుందాం అని ముక్తకంఠంగా వినిపించారు. రెడ్యానాయక్ మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గానికి త్వరలో 1100 మందికి దళిత బందు వస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు నున్న రమణ, మహబూబాబాద్ మార్కెట్ చైర్మన్ కత్తెరసాల విద్యాసాగర్,ఎంపీపీ బాలు నాయక్, జడ్పిటిసి కమల రామనాథం, మున్సిపల్ చైర్మన్ వీరన్న,వైస్ చైర్మన్ కోటిలింగం,బిఆర్ఎస్ నాయకులు బిక్షం రెడ్డి, సత్తిరెడ్డి, మహిళా అధ్యక్షురాలు హైమావతి, ఎంపీటీసీ నాగమణి, మధుసూదన్, మల్లయ్య కుంట సర్పంచ్ ఫుల్ సింగ్, తొడేళ్ళగూడెం సర్పంచ్ పగడాల అంజయ్య బిఆర్ఎస్ నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

### ఎస్ఐ బానోత్ వెంకన్న



**గార్ల, ఆగస్టు 12(మనం న్యూస్):** ఇంటి చుట్టు ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరు భాధ్యతగా భావించి శుభ్రం చేసుకోవాలని గార్ల ఎస్ఐ బానోత్ వెంకన్న కోరారు. శనివారంనాడు వారాంతపు పిటిగ్ లో భాగంగా ఎస్ఐ వెంకన్న తోటి పోలీసు సిబ్బందితో కలసి పోలీస్ స్టేషన్ చుట్టు ప్రక్కల పరిసరాలలో గల చెత్త చెదారాలను శుభ్రం చేసి శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ వెంకన్న మాట్లాడుతూ ప్రస్తుతం వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మండల ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి ఒక్కరు తమ నివాస స్థలాల చుట్టుప్రక్కల ఎప్పటికప్పుడు శుభ్రంచేసుకోవాలని దీని వలన దోమల బెడద తగ్గి డెంగ్యూ మలేరియా వ్యాధుల రాకుండ జాగ్రత్త పడవచ్చునని తెలిపారు. ఈ శ్రమదాన కార్యక్రమంలో ఎస్ఐ బానోత్ వెంకన్నతో పాటు ఏఎస్ఐ రవీందర్, వీరారెడ్డి, హెడ్ కానిస్టేబుల్ శ్యామ్, కానిస్టేబుల్ లు శ్రీను, రామనర్సయ్య, రైటర్ శ్రీను, ఎస్బి హెచ్.సి శ్రీను హోమ్ గార్డ్ లు రాము, భద్రు పాల్గొన్నారు.

## నెహ్రూ విగ్రహనికి మోక్షమెన్నడో...



**గార్ల, ఆగస్టు 12(మనం న్యూస్):** గార్ల రైల్వే స్టేషన్ మార్గములో గల నెహ్రూ విగ్రహం ధ్వంసమై మూడు నెలలు గడుస్తున్న ఇంతవరకు కాంగ్రెస్ నాయకులు నెహ్రూకు మోక్షం కలిగించలేకపోయారు. గత మూడు నెలల క్రితం ఒ ఇసుక లారీ గుద్దుకొని స్థానిక నెహ్రూ సెంటర్ లో గల నెహ్రూ విగ్రహం ధ్వంసం కావడంతో కాంగ్రెస్ నాయకులు నెహ్రూ విగ్రహాన్ని ధ్వంసం చేసిన లారీని పట్టుకొని వారి వద్ద నుండి విగ్రహ పునఃనిర్మాణానికి 45 వేల రూపాయలు నష్టపరిహారం తీసుకొని విగ్రహ నిర్మాణానికి సైతం స్థానిక కాంగ్రెస్ నాయకులు కమిటీ వేసుకొని మూడు నెలలు గడుస్తున్న విగ్రహ నిర్మాణం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లుగానే ఉండిపోయింది.ఇప్పటికైన ఆ 45 వేల రూపాయల డబ్బులు ఎవరికాడ ఉన్నాయో తెలుసుకొని నెహ్రూ సెంటర్ అనే నామకరణ కనుమరుగై పోకముందే కాంగ్రెస్ నాయకులు మేల్కొని నెహ్రూ విగ్రహ ప్రతిష్ఠకు పూనుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

## పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయండి

**గార్ల, ఆగస్టు 12(మనం న్యూస్) :** రాజకీయ పార్టీలకు అతీతంగా నేడు మధ్యాహ్నం 12 గంటలకు కోరుట్లలో జరిగే పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయాలని మహబూబాబాద్ జిల్లా పద్మశాలి ప్రధాన కార్యదర్శి అలువాల రామకృష్ణ పిలుపునిచ్చారు.శనివారంనాడు గార్ల పట్టణంలోని పద్మశాలి కుటుంబ సభ్యుల గడపగడపకు వెళ్ళి చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరి కరపత్రాలనుఆయన పంపిణీ చేశారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ సమాజంలోని పద్మశాలిలు ప్రత ఒక్కరు ఇంటి నుండి రోడ్లపైకి వచ్చి న్యాయం కోసం ఎలుగెత్తి చాటాల్సిన సమయం ఆసన్నమైందని ఆత్మగౌరవ నినాదంతో ఏర్పడిన తెలంగాణలో పద్మశాలీల ఆత్మగౌరవం నిలుపడానికి చలో కోరుట్ల పద్మశాలి రాజకీయ యుద్ధభేరిని జయప్రదం చేయడానికి పద్మశాలి సోదర సోదరిమనులు యువత కుటుంబ సభ్యులు ప్రతి ఒక్కరు తరలిరావాలని పిలుపునిచ్చారు.

## ప్రమాదంలో మృతి చెందిన యువకుడి కుటుంబానికి పరామర్శ



**దంతాలపల్లి, ఆగస్టు 12 (మనం న్యూస్) :** ఇటీవల మండలం లోని నిధానపురం గావూనికి చెందిన రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లెపాక ప్రకాష్ కుటుంబాన్ని భా రా స నాయకులు పరామర్శించి వారి,కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమం జడ్పీ వైస్ చైర్మన్ నూకల వెంకటేశ్వర్ రెడ్డి పాల్గొని ఆర్థిక సహాయం అందించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారి కుటుంబానికి పార్టీ ఎప్పటికి అండగా ఉంటుందని అన్నారు,యువకుడి మృతికి సంతాపం తెలియజేసారూఈ కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ ఓలాద్రి మల్లారెడ్డి వారిలో మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపువేణు మండల నాయకులు నాగిరెడ్డి వెంకటరెడ్డి,దుండి వెంకటేశ్వర్లు.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన మల్లెపాక ప్రకాష్ తండ్రి వెంకన్న కు మనోధర్యాన్ని కలిగించారు ఈకార్యక్రమంలో మంకాల వెంకన్న ఇద్దయ్య,కుటుంబ సభ్యులు మల్లెపాక సుధాకర్,మధు,మల్లెపాక మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# సీతారామ ప్రాజెక్ట్ సాధనకై ఉద్యమం...



**బయ్యారం, ఆగష్టు 12 (మనం న్యూస్) :** .సీతారామ ప్రాజెక్ట్ జలాలను బయ్యారం పెద్ద చెరువు కు ఇచ్చేంత వరకు ఉద్యమం తప్పదని అఖిల పక్షం నాయకులు అన్నారు. శనివారం స్థానిక గడ్డం వెంకట్రామయ్య భవన్ లో అఖిల పక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశం లో అఖిల పక్ష నాయకులు మాట్లాడారు. 2016 లో ముఖ్యమంత్రి ఓ. చంద్రశేఖర్ రావు గారి చేతుల మీదుగా రోళ్ళ పాడు చెరువు లో సీతారామ ప్రాజెక్ట్ శంఖుస్థాపన జరిగి ఏడేళ్లు గడిచినా బయ్యారం పెద్ద చెరువు కు చుక్క నీరు రాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సీతారామ ప్రాజెక్ట్ లో ఇల్లందు నియోజక వర్గం ను పక్కకు పెట్టారని, గోదావరి జలాలను సుదూర ప్రాంతాలకు తరలించేందుకు కుట్ర జరుగుతోందని విమర్శించారు. పాత డిజైన్ ప్రకారం బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్ట్ నీళ్ళు ఇవ్వాలని, తక్షణమే రోళ్లపాడు పనులకు బయ్యారం చెరువు పనులకు టెండర్లు నిర్వహించాలని డిమాండ్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ జలాల సాధన కోసం ఈ నెల 16 న బయ్యారం లో మండల సదస్సు నిర్వహిస్తున్నట్లు, ఈ సదస్సుకు రైతులు భారీ సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలని పిలుపు నిచ్చార్. ఈ సమావేశం లో అఖిల పక్ష నాయకులు గౌని అయిలయ్య, కంబాల ముసలయ్య, మండ రాజన్న,ఎస్ కే సైదులు కురియాల చంద్రయుబ్లు మాట్లాడారు. ఈ సమావేశం లో సి పి ఐ ఎం ఎల్ నాయకులు మాదంశెట్టి నాగేశ్వర్ రావు, రామగిరి బిక్షం, రామ చంద్రపు మురళి, కాంగ్రెస్ నాయకులు నాయిని శ్రీనివాస రెడ్డి, సి పి ఎం నాయకులు నంబూరి మధు పాల్గొన్నారు

# సమస్యలు పరిష్కరించకుంటే సమ్మె బాట

### సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి డిమాండ్



**మహబూబాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్) :** ఏ ఎన్ ఎం ల సమస్యలు పరిష్కరించకుంటే సమయం తప్పదని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి ప్రభుత్వాన్ని హెచ్చరించారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో తహసిల్దార్ కార్యాలయం ముందు రెండవ ఏఎన్ఎం లు రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా వంట వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సిపిఐ జిల్లా కార్యదర్శి బి. విజయసారథి, ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు బి అజయ్ సారధి లు మాట్లాడుతూ.సెకండ్ ఏఎన్ఎంలు చేస్తున్న ధర్నాలు నిరసనలు నేటికీ 9 రోజులు అవుతున్న రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో ఏఎన్ఎంల పాత్ర గొప్పదని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కేసీఆర్ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కాంట్రాక్ట్ అవుట్సోర్సింగ్ పద్ధతిని తీసేసి ఆ పోస్టులలో కొనసాగుతున్న ప్రతి కార్మికులను రెగ్యులరైజ్ చేస్తానని మాట ఇచ్చి తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండవ ఏఎన్ఎం లను మోసం చేయడం తగదన్నారు. దేశంలో వైద్య సేవలలో మన రాష్ట్రానికి మొదటి ప్రాధాన్యత లభించింది అంటే దానికి ఏఎన్ఎంలు అహర్నిశలు శ్రమించటం వలనే అన్నారు. కరోనా క్లిష్ట పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ఇంటింటికి సర్వేలు నిర్వహించి కరోనా పరీక్షలు నిర్వహించి అహర్నిశలు శ్రమిస్తే నేడు మాకు పరీక్షల పేరుతో నోటిఫికేషన్ల పేరుతో మోసం చేయడం తగదని అన్నారు. బేషరతుగా రెండవ ఏఎన్ఎం ల నోటిఫికేషన్లు రద్దుచేసి ఎంతో కాలంగా పనిచేస్తున్న రెండో ఏఎన్ఎం లను రెగ్యులరైజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో సమ్మెబాట నిర్వహించి దశలవారీగా ఉద్యమాలు ఉదృతం చేయవలసి వస్తుందని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ మానుకోట అర్బన్ అధ్యక్షులు ఘనపురపు అంజయ్య మద్దతు తెలపగా, రెండవ ఏఎన్ఎం లు కె అశ్విని, సుమలత, రాములమ్మ, స్నేహలత, భాగ్యలక్ష్మి, ప్రేమలత, శ్రీమతి, పార్వతి, సుమలత, సమ్మక్క, భద్రమ్మ, సువర్ణ, కవిత, యాకమ్మ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, జిల్లా ఉపాధ్యక్షులు నర్రా శ్రావణ్ బి కే ఎం యు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకుంట్ల వెంకన్న, డిహెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి చిరంజీవి, వెలుగు శ్రావణ్, వికాస్, లోకేష్, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



## గుండెపోటుతో మరణించిన వ్యక్తి కుటుంబానికి ఆర్థిక సహాయం

### మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ ప్రవీణ్ రావు ఔదార్యం

**పెద్దవంగర, ఆగస్టు 12, (మనం న్యూస్):** మండలంలోని వడ్డెకొత్తపల్లి గ్రామంలో ఇటీవల గుండెపోటుతో అకాల మరణం చెందిన జాజుల సంజీవ కుటుంబ సభ్యులను మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్ స్థానిక సర్పంచ్ నెమరుగొమ్ముల ప్రవీణ్ రావు పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపి, కుటుంబానికి అన్ని విధాల అండగా ఉంటామని ధైర్యం చెప్పి, 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు, వీరితో పరామర్శించిన వారిలో వార్డు సభ్యులు మల్లేష్, నేషనల్ హ్యూమన్ రైట్స్ మండల చైర్మన్ కుమ్మరి రామ్మూర్తి, తుర్క విజయ్ తదితరులు ఉన్నారు.



## ఎస్సీ హాస్టల్‌లో హెల్త్ క్యాంప్

**గార్ల, ఆగస్టు 12(మనం న్యూస్):** ముల్కనూరు పి.హెచ్. సి వైద్యులు అవినాష్ ఆదేశాల మేరకు శనివారంనాడు స్థానిక ఎస్సీ హాస్టల్లో గార్ల సబ్ సెంటర్-3 ఆద్వర్యంలో హెల్త్ క్యాంప్ నిర్వహించారు. ఈ సందర్భంగా హాస్టల్లోని 52 మంది విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఎటువంటి వ్యాధులు సోకలేదని తెలిపారు. అనంతరం ఎస్సీ హాస్టల్ వార్డెన్ ముత్తమ్మ మాట్లాడుతూ విద్యార్థులు వర్షాకాలం దృష్ట్యా ప్రతి రోజు శుభ్రంగా ఉంటు పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గార్ల సబ్ సెంటర్-3 ఏఎన్ఎం వై.స్వప్న, ఆశాలు శాంత, రమనమ్మ, రంగమ్మ విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే దుర్మార్గాలు మానుకోవాలి

## పేదల ఇళ్ల స్థలాలను అడ్డుకోవద్దు

## ప్రభుత్వ భూములపై స్పెషల్ ఆఫీసర్ తో విచారణ జరిపించాలి

## సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య




**మహబూబాబాద్, ఆగస్టు 12 (మనం న్యూస్):** మహబూబాబాద్ పట్టణంలో ప్రభుత్వ భయములలో పేదలు వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వకుండా ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అడ్డుకుంటున్నారని ఎమ్మెల్యేకు పేదల ఓట్లు అవసరం లేదా ఎమ్మెల్యే దుర్మార్గాలు మానుకోవాలని ప్రభుత్వ భూముల పై ప్రత్యేక అధికారితో విచారణ జరిపించాలని సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య డిమాండ్ చేశారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో పెరుమాళ్ళ జగన్నాథం భవన్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో జి నాగయ్య మాట్లాడారు తెలంగాణ వ్యాప్తంగా 22 జిల్లాలలో పేదలు దళిత గిరిజనులు ప్రభుత్వ భూములు గుడిసెలు వేసుకోగా ముఖ్యమంత్రి కేసీఆర్ సర్వే నిర్వహించి పట్టాలి ఇవ్వాలని ఆదేశించారని మానుకోటంలో మాత్రం ప్రజాప్రతినిధులు అడ్డుకుంటున్నారని జి నాగయ్య విమర్శించారు . వరంగల్ లో జక్కలోది భూములలో ఏడాదిపట్టు పోరాటాలు నిర్వహించారని ప్రభుత్వ భూములు పేదలు వేసుకున్న గుడిసెలకు తాసిల్దారు వచ్చి సర్వే నిర్వహించి పేర్లు రాసుకొని ఇళ్ల స్థలాలు పట్టాలి ఇవ్వడానికి కార్యాచరణ రూపొందిస్తున్నారని అన్నారు . తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా మహబూబాబాద్ లో మాత్రమే పేదలు వేసుకున్న గుడిసెలకు ఇళ్ల స్థలాలు ఇవ్వొద్దని ప్రజాప్రతినిధులు ఎమ్మెల్యే అడ్డుకుంటున్నారని విమర్శించారు . కురవి రహదారిలో పేదలు సుమారు 30 ఎకరాల్లో గుడిసెలు వేసుకున్నారని 5000 మంది గుడిసెలు వేసుకోగా ప్రభుత్వ యంత్రాంగం పోలీసులు కలిసి ఏడుసార్లు దాడి చేసి గుడిసెలు కూల్చివేశారని పేదలపై 150 మంది పై బైండోవర్ కేసులు 20 మందిపై నాన్ బెయిల్ కేసులు పెట్టి చిత్రహింసలు పెట్టి జైలుకు పంపారని చిన్నపిల్లలు చంటి పిల్లలు బోరు నా విలపిస్తున్న అధికార యంత్రము కనికరించకుండా జైలుకు పంపించారని ఆవేదన వ్యక్తం చేశారు. అయినా పేదల ఆ భూమిని వదలలేదని ఇప్పటికి 2500 మంది గుడిసెలు వేసుకుని ఎండనక వాననక ఈగలు దోమలు పాములు పురుగులతో సహవాసం చేస్తూ అక్కడే గుడిసెల్లో వండుకొని తింటున్నారని వారికి సర్వే నిర్వహించి ఇళ్ల స్థలాల పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు . ఎమ్మెల్యే రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కొమ్ము కాస్తున్నాడని వాడితో అంటగాకుతున్నాడని పేదలను పట్టించుకోవడంలేదని వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేకు పేదల ఓట్ల అవసరం లేదా అని ప్రశ్నించారు. పేదలను విస్మరిస్తే తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఎమ్మెల్యే దుర్మార్గాలు మానుకొని పేదలకు ఇళ్ల స్థలాలు పట్టాలు ఇవ్వడానికి సహకరించాలని కోరారు పేదలకు ఇళ్లస్థలాలు పంపిణీపై తాము ముఖ్యమంత్రి కేసీఆర్ కు సీసీఎల్ఏ కు ఫిర్యాదు చేశామని తెలిపారు . మానుకోట ప్రభుత్వ భూములపై ప్రత్యేక అధికారులతో విచారణ చేయిస్తామని అధికారులు హామీ ఇచ్చినట్లు తెలిపారు . పట్టణంలో ఎన్జీవోస్ కాలనీ బాబా గుట్ట వద్ద ప్రభుత్వ భూమిని ఆరు ఎకరాలు స్వాధీనం చేసుకొని బోర్డు పెట్టినందుకు కలెక్టర్ శశాంక్ కు నాగయ్య అభినందనలు తెలిపారు ఇతర ప్రభుత్వ భూములపై కూడా విచారణ నిర్వహించి స్వాధీనం చేసుకోవాలని ప్రభుత్వ ప్రయోజనాలకు పేదలకు పంచాలని కోరారు. ఎమ్మెల్యే ఇలాగే వ్యవహరిస్తే భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీకి పుట్టగతులు ఉండవని ఎమ్మెల్యే తో పాటు ఆ పార్టీ నాయకులు కూడా మునిగిపోవడం ఖాయమని తక్షణమే పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు స్పందించాలని పేదల ఇండ్ల స్థలాలకు అడ్డుపడవద్దని సూచించారు. పేదల భూములను దక్కనట్లయితే రాజ్యాంగపరంగా పోరాడుతామని అవసరమైతే కోర్టు నాశ్రయిస్తామని ఎంతకైనా తెగిస్తామని నాగయ్య స్పష్టం చేశారు ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గునిగంటి రాజన్న ఆకుల రాజు అల్వాల వీరయ్య శెట్టి వెంకన్న కందునూరి శ్రీనివాస్ ఆంగోతి వెంకన్న పాల్గొన్నారు.

# జన్మదినాలు సామాజిక సేవకు నాందిగా మారాలి

## -జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్



**తొర్రూరు ఆగస్టు 12 (మనం న్యూస్):** జన్మదినాలు సామాజిక సేవకు నాందిగా మారాలని జెడ్పీ ఫ్లోర్ లీడర్ మంగళపల్లి శ్రీనివాస్ తెలిపారు. సీనియర్ జర్నలిస్టు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు జలగం శేఖర్ జన్మదిన వేడుకలు స్నేహితులు, జర్నలిస్టుల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని విశ్రాంతి భవనంలో నిర్వహించారు.కేక్ కట్ చేసి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా జెడ్పీ ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్ మాట్లాడుతూ...ఎంత కాలం బతకమన్నది ముఖ్యం కాదని ఎంతమంది హృదయాల్లో చోటు సంపాదించుకున్నామన్నది ముఖ్యమని తెలిపారు.జన్మదినం ప్రతి ఒక్కరికి ప్రత్యేకమని, ఆ రోజును ఉత్తమంగా తీర్చిదిదుకోవాలని కోరారు. 100 ఏళ్ల జీవిత ప్రయాణంలో వెయ్యేళ్లకు సరిపడా మంచి పేరు సాధించాలని కోరారు. ఫోర్త్ ఎస్టేట్ గా పేరొందినజర్నలిస్టులు సమాజ మార్పుకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఐజేయూ జాతీయ కార్యవర్గ సభ్యులు దూలం శ్రీనివాస్, స్థానికులు రాయిశెట్టి వెంకన్న, యాకేందర్, జర్నలిస్టులు దేవరకొండ కృష్ణ ప్రసాద్, లకావత్ యాదగిరి నాయక్, గిరికత్తుల శ్రీనివాస్, గజ్జల వినోద్ రెడ్డి,కొయ్యడ సాంబశివ, బంజాల శ్రీకాంత్, మేరుగు రమేష్, కొండం అశోక్ రెడ్డి, ఆడెం కృష్ణ, సీహెచ్ రాము, జిలుకర రాజు, సాదు సుమన్ , బోలగాని రవి,నిమ్మల రవి, రామ్మూర్తి, పూర్ణచందర్ తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**కురవి, ఆగస్టు 12 (మనం న్యూస్) :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సిబ్బంది సమయ పాలన పాటిస్తూ , వర్షాకాలంలో సీజనల్ గా వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని అని , ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మరియు ఆరోగ్య ఉప కేంద్రాలు నాణ్యమైన , మన్నికైన సేవలందించి ప్రజల్లో విశ్వాసాన్ని చురుగోనాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ అంబరీష సిబ్బంది ని ఆదేశించారు. శనివారం బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను ఆకస్మికంగా సందర్శించి సిబ్బంది పనితీరుని మదింపు చేసారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలు అమలులో నిర్లక్ష్యం వహించరాదని అలా చేస్తే అలాంటి వారిని ఉపేక్షించేది లేదని పేర్కొన్నారు. ఆసుపత్రిలో సహజ కాన్పులు జరిగేలా చూడాలని వైద్యాధికారి ని సిబ్బంది ని , తెలంగాణా హబ్ సేవలు అందరికీ అదే విధంగా చూడాలని ఆదేశించారు. టీబీ ,లెప్రసీ కేసులు మందులు సరిగా వాడేలా సిబ్బంది , ఆశా కార్యకర్తలు గృహ సందర్శించిన సమయంలో గమనించాలని ఆదేశించారు. అనంతరం నూతనంగా నిర్మిస్తున్న బలపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని సందర్శించి పరిశీలించారు. ఆసుపత్రి ఆవరణం విశాలంగా ఉన్నందున ఈ కాలంలో విరివిగా మొక్కలు నాటాలని ఆదేశించారు .ఈ కార్యక్రమం లో వైద్యాధికారి డాక్టర్ స్రవంతి , డీపివో రుక్మొద్దీన్ , సబ్ యూనిట్ ఆఫీసర్ వడ్డేబోయిన శ్రీనివాస్ , సర్పంచ్ ముండ్ల ప్రమీల రమేష్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ



**పెద్దవంగర, ఆగస్టు 12 (మనం న్యూస్) :** మండలంలోని చిట్యాల గ్రామంలో ఇటీవల మరణించిన అనబత్తుల నారాయణ (75),కోట చిన్నబిక్షం (70) , చిన్నవంగర గ్రామంలో బొమ్మెర ఉపేందర్ (38), ఎర్రసాని రామక్క (60),గత కొంతకాలంగా అనారోగ్యానికి గురై మరణించగా కాంగ్రెస్ పార్టీ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు శనివారం రోజున మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముద్దసాని సురేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మరణించిన కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు, ఆర్థిక సహాయం కూడా అందించి, ధైర్యం చెప్పారు, ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాక శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు రంగు మురళి, చిన్న వంగర ఎంపీటీసీ మెట్టు సౌజన్య నగేష్, బీసీ సెల్ అధ్యక్షులు దాసరి శ్రీనివాస్, మండల సీనియర్ నాయకులు దుంపల శ్యామ్, ఇస్లావత్ రవి, సీతారాం నాయక్, యూత్ అధ్యక్షులు బీసు హరికృష్ణ, ప్రధాన కార్యదర్శి ఆవుల మహేష్, ఆర్కే తండా సర్పంచ్ జగ్గు నాయక్, వేణు రమేష్ సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఛలో హైదరాబాద్ కు తరలిన ఉద్యోగ ఉపాధ్యాయులు.. .




**బయ్యారం, ఆగస్ట్ 12: (మనం న్యూస్):** సి పి ఎస్ ని రద్దు చేసి ఓ పి ఎస్ సాధన డిమాండ్ తో శనివారం హైదరాబాద్ లో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కారయక్రమానికి ఉద్యోగులు ఉపాధ్యాయులు బయ్యారం మండలం నుండి భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఈ సందర్భగా నాయకులు మాట్లాడుతూ సి పి ఎస్ రద్దు చేసి ఓ పి ఎస్ ను సాధించే వరకు ఉద్యమాన్ని విరమించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు

# హర్ ఘర్ తిరంగా



**పెద్దవంగర, ఆగస్టు 12,(మనం న్యూస్):** ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా మండలంలోని అన్ని తపాలా శాఖ కార్యాలయాలలో జాతీయ జెండాలను విక్రయిస్తున్నారు, దీనిలో భాగంగా పెద్దవంగరం మండల కేంద్రంలోని ఉన్న పోస్ట్ ఆఫీస్ లో పనిచేస్తున్న పోస్ట్ మాన్ భద్రయ్య చారి మండల కేంద్రం నందు జాతీయ జెండాలను 25 రూపాయలు చెల్లించిన వారికి విక్రయించారు, ఈ సందర్భంగా భద్రయ్య చారి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఇంటిపై జాతీయ జెండాను రెపరెపలాడే విధంగా కేంద్ర ప్రభుత్వం హర్ ఘర్ తిరంగా ప్రచారంలో భాగంగా గ్రామాల్లో ఉన్నటువంటి పోస్ట్ ఆఫీస్ లలో అందుబాటులో జెండాలను ఉంచిందని ప్రతి ఒక్కరూ ఆన్లైన్ ఆఫ్లైన్ ద్వారా 25 రూపాయలు చెల్లించి తీసుకోవాలని కోరారు,

# ఆర్థిక ఇబ్బందులతో గిరిజన రైతు ఆత్మహత్య



**బయ్యారం, ఆగస్టు 12 (మనం న్యూస్):** వ్యవసాయం లో పంటలు కలిసి రాక వర్షాలు సక్రమంగా పడక విత్తనాలు మొలకెత్తక పోవడం పెట్టుబడులు కూడా రాని పరిస్థితి లో మనోవేదనకు గురై గిరిజన రైతు ఆత్మహత్య పాల్పడిన సంఘటం శనివారం మండలంలో చోటు చేసుకుంది. బయ్యారం ఎస్ ఐ జి. వెంకన్న కథనం మేరకు .. బయ్యారం మండలం కోయాగుడెం పంచాయితీ పరిధలోని సుద్దరేవు గ్రామానికి చెందిన పూనేం నాగేశ్వర్ రావు తనకున్న ఆరు ఎకరాల పొలం లో మొక్కజొన్న విత్తనాలు చల్లాడు. సరిగ్గా వర్షాలు లేక అవి మొలకెత్తక పోవడం తో మళ్లీ విత్తనాలు తెచ్చి చల్లాడు. రెండవ సారి కూడా సక్రమంగా మొలకెత్తక పోవడం తో పెట్టుబడులు విపరీతంగా అయ్యాయని మనో వేదనకు గురయ్యాడు. ఈ నెల తొమ్మిదో తేదీన భార్యాభర్తలు చేను దగ్గరికి వెళ్ళారు. భార్య ను అక్కడే ఉంచి ఇంటికి వచ్చిన నాగేశ్వర్ రావు ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగాడు. భర్త రాకపోయే సరికి అనుమానం వచ్చిన భార్య బాయమ్మ ఇంటికి వచ్చేసరికి భర్త నోటి నుండి నురగలు వస్తుండడం తో మహబూబాబాద్ గవర్నమెంట్ హాస్పిటల్ కి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కొరకు వరంగల్ ఎం జి ఎం కి తరలించగా చికిత్స పొందుతూ శనివారం ఉదయం మృతి చెందాడు. భార్య వాయమ్మ ఫిర్యాదు మేరకు ఎస్ ఐ జి వెంకన్న కేస్ నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.